www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 15 జూన్ 2023
5
కాకినాడ



విశాఖ, విజయవాడ వెళ్లే రైళ్ల రద్దు

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

బొగ్గు లోడు గూడ్స్ రైలు.. తాడి-అనకాపల్లి స్టేషన్ల మధ్య బుధవారం పట్టాలు తప్పడంతో విశాఖపట్నం-విజయవాడ మార్గంలో పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. కొన్ని రైళ్లను రద్దు చేయగా.. మరికొన్ని ఆలస్యంగా నడుస్తున్నాయి. విశాఖ-లింగంపల్లి (12805)-జన్మభూమి, విశాఖ-విజయవాడ (22701)-ఉదయ్, విశాఖ-గుంటూరు(17240)- సింహాద్రి ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేశారు. అదే రైళ్ల తిరుగు ప్రయాణం కూడా రద్దయింది. విశాఖ-సికింద్రాబాద్ (20833)-వందేభారత్ ఎక్స్‌ప్రెస్ మూడు గంటలు ఆలస్యంగా వెళ్లనుంది. విశాఖ నుంచి ఉదయం 5.45కు బయల్దేరాల్సిన వందేభారత్.. 8.45కి బయల్దేరనుంది. విశాఖతోపాటు దువ్వాడ రైల్వే స్టేషన్లలో పలు రైళ్లు నిలిచి పోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు.

ఆరోగ్య సేవకులపై వేధింపులు

ఆశా వర్కర్లపై పెరిగిన పని ఒత్తిడి
పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

నాణ్యమైన వైద్య సేవలు అందడానికి ఎక్కువగా కృషి చేస్తున్న ఆశా వర్కర్లు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికే పని ఒత్తిడి పెరగ్గా అధికారులు, వైద్యులు, అధికార పార్టీ నేతల వేధింపులు భరించలేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఇవి చాలవన్నట్లు భౌతిక దాడులకు గురవుతున్నారు. కాకినాడ, తూర్పు గోదావరి, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో 3,200 మంది ఆశ కార్యకర్తలు వైద్య ఆరోగ్య శాఖలో అతి తక్కువ వేతనంతో విధులు నిర్వహిస్తున్నారు. ప్రతి ఆశా కార్యకర్త స్థానికంగా నివాసం ఉంటూ ప్రజల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకొని ఉన్నతాధికారులకు తెలియజేస్తున్నారు. పిల్లలు, వద్ధులకు, గర్భిణులు, బాలింతలకు మందులు, టీకాలు, పౌష్టికాహారం ఇవ్వడం వంటి అనేక పనులు చేస్తున్నారు. సామాన్య ప్రజల్లో చైతన్యం కలిగించి ప్రభుత్వ ఆసుపత్రిల్లోనే వైద్యం చేయించుకునేలా కషి చేస్తున్నారు. ఇలా అనేక సేవలు కొనసాగిస్తున్నారు.

భౌతిక దాడులతో బెంబేలు

ఆశ వర్కర్లతో ప్రభుత్వం అనేక రకాల సర్వేలు చేయిస్తోంది. అంతేకాక ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సందర్భాల్లో ఆశాలు భౌతిక దాడులకు గురవుతున్నారు. గతంలో పిఠాపురం మండలం విరవ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని విరవ గ్రామంలో పని చేస్తున్న కుమారి అనే ఆశా కార్యకర్తపై అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి దాడి చేయడంతో పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయాల్సి వచ్చింది. అగ్ని ప్రమాదంలో ఒక వృద్ధురాలు గాయాల పాలవ్వగా ఆమెను పరామర్శించడానికి వెళ్లిన సందర్భంలో ఈ దాడి సంఘటన చోటు చేసుకుంది. ప్రతి నెలా 9న గర్భిణులకు వైద్య పరీక్షల కోసం మేళా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేటకు చెందిన ఒక గర్భిణిని వైద్య పరీక్షల కోసం రావాలని కోరగా వైసిపి కార్యకర్త కుమారి అనే స్థానిక ఆశా కార్యకర్తపై దాడికి పాల్పడ్డాడు. దీనిపై ఆమె సర్పవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదు. కిర్లంపూడి మండలం సింహాద్రిపురం గ్రామానికి చెందిన మరో ఆశా కార్యకర్త సత్యవతిపై వైసిపిలో



తిరుగుతున్న ఒక వాలంటీర్ భర్త కారణం లేకుండానే దాడి చేసి గాయపరిచాడు. దీనిపై కిర్లంపూడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఇటువంటి దాడులు పునరావతం కాకుండా అతన్ని హెచ్చరించి పంపించారు.

సెలవులు ఇవ్వకుండా వేధింపులు

ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పని చేస్తున్న ఆశా కార్యకర్తలపై అధికారులు తీవ్రస్థాయిలో వేధింపులకు పాల్పడుతున్నారు. ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు, మెటర్నటీ సెలవులు ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కాన్పుల కోసం సెలవులు పెడుతుంటే విధుల నుంచి తొలగిస్తున్నారు. కాకినాడ అర్బన్‌లో శ్రీజ అనే ఆశ కార్యకర్త మెటర్నటీ లీవ్ తీసుకోగా అనంతరం కొంతకాలం పాటు ఆమెను విధుల్లోకి తీసుకోలేదు. చివరకు సిఐటియు నాయకులు ప్రశ్నించగా తిరిగి విధుల్లోకి తీసుకున్న పరిస్థితి. కాజులూరు మండలం దుగ్గుదూరు గ్రామానికి చెందిన శాంతారత్నం గర్భసంచి ఆపరేషన్ చేసుకోగా ఒక నెల రోజులు మాత్రమే సెలవు ఇవ్వగా రెండో నెలలో విధులకు హాజరు కావాల్సిందేనంటూ సబ్ సెంటర్ వైద్యురాలు హుకుం జారీ చేసారు. కాత్రావులపల్లి పిహెచ్సిలో పనిచేస్తున్న భవాని కాన్పు కోసం 6 నెలలు సెలవులో ఉండగా 3 నెలల వేతనంలో కోత విధించారు. ఇలా అనేక ఇబ్బందుల నడుమ ఆశా వర్కర్లు విధులు నిర్వర్తిస్తున్నారు.

ఒక్క చాన్స్ ఇవ్వండి : పవన్ కల్యాణ్

కత్తిపూడి సభలో జనసేనాని
వారాహి యాత్ర ప్రారంభం

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి, అన్నవరం

ఒక ఛాన్స్ ఇస్తే అసెంబ్లీలో అడుగుపెట్టి ప్రజావాణిని వినిపిస్తానని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. ఆ పార్టీ వారాహి విజయ యాత్ర ప్రారంభమైంది. బుధవారం శంఖవరం మండలం అన్నవరం దేవస్థానంలో పూజలు అనంతరం వారాహి వాహనం కత్తిపూడి చేరుకుంది. రాత్రి జరిగిన సభలో పవన్ కళ్యాణ్ వైసిపి అవినీతి, అడ్డగోలు పాలనపై విరుచుకుపడ్డారు. అధికార పార్టీ నేతలపై ఆద్యంతం విమర్శలు సంధించారు. వైసిపి వైఫల్యాలను ఎండగడుతూ అక్రమాలను దుయ్యబట్టారు. రైతులు, కౌలు రైతులు, భవన నిర్మాణ రంగ కార్మికులు, ఇతర వర్గాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రస్తావించారు. గుండాగిరీ చేస్తున్న వైసిపికి ఎవరూ భయపడేది లేదని, మనల్ని ఎవరూ ఆపలేరని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. అవినీతిని పూర్తిగా అరికట్టే బాధ్యతను జనసేన తీసుకుంటుందన్నారు. కేంద్రంలో ఉన్న నాయకులను సంపూర్ణంగా గౌరవిస్తానని, ఎపి ప్రయోజనాలు దెబ్బతింటే మాత్రం వెనక్కి తగ్గే వ్యక్తిని కాదన్నారు. దళితుల పథకాలను తొలగించి 100 అడుగుల అంబేద్కర్ విగ్రహాలు పెడితే ఉపయోగం ఏమిటని ప్రశ్నించారు. కాపులకు రిజర్వేషన్లు ఇవ్వనని చెప్పినా జగన్‌కు ఓటేశారన్నారు. పదేళ్ల పాటు పార్టీని ఓపిగ్గా నడిపాను. ఇంకా నడుపుతాను. అసెంబ్లీకి పంపితే ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటానని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులకు నిధులు కేటాయింపులు లేకపోవడంతో రైతులు నష్టపోతున్నారన్నారు. తన పోరాట యాత్రలో భాగంగా ప్రత్తిపాడు మండలం వంతాడలో పర్యటించానని, సహజ వనరులను దోచేస్తున్న వైనంపై ప్రశ్నించానన్నారు. చింతలూరులో లేటరైట్ తవ్వుకుంటున్నారని, సహజ వనరులను దోచుకోవడమే కాకుండా పర్యావరణాన్ని నాశనం చేస్తున్నారన్నారు. ఇది ఆగాలన్నా, పోలవరం పూర్తి కావాలన్నా జనసేన అధికారంలోకి రావాలన్నారు. వారాహి యాత్రలో పాలు పంచుకునేందుకు జనసేన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అన్నవరం నుంచి కత్తిపూడి వరకు బైకులు, కార్లతో ర్యాలీ నిర్వహించారు. జాతీయ రహదారికి ఇరువైపులా జెండాలు కట్టారు.

సత్యదేవుని దర్శించుకున్న పవన్ కళ్యాణ్

అన్నవరం సత్యనారాయణ స్వామిని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ బుధవారం దర్శించుకున్నారు. ఉదయం 10 గంటలకు ఆలయం వద్దకు వచ్చి ఆయనకు దేవస్థానం అధికారులు ఆలయ లాంఛనాలతో స్వాగతం పలికారు. అనంతరం పవన్ కళ్యాణ్ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆయనతో సెల్ఫీ దిగేందుకు పోటీపడిన అభిమానులను



సభలో మాట్లాడుతున్న పవన్ కల్యాణ్

పోలీసులు, పవన్ కళ్యాణ్ సెక్యూరిటీ నిలువరించారు. దర్శనం అనంతరం పవన్ కల్యాణ్ తాను బస చేసిన అతిథి గృహంలోనే రాష్ట్రంలో వివిధ నియోజకవర్గాల నుంచి వచ్చిన పార్టీ శ్రేణులతో విస్తతంగా చర్చలు జరిపారు.

కొండ దిగువన అభిమానుల నిరుత్సాహం

పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర సందర్భంగా అన్నవరంలో కొండదిగువన ఉన్న ఆయన అభిమానులు నిరుత్సాహ పడ్డారు. ఆయన సాయంత్రం కొండ పైనుంచి రెండో ఘాట్ రోడ్డు మీదుగా కత్తిపూడి బహిరంగ సభకు వెళతారని రెండు రోజుల ముందుగా గ్రామంలో జనసేన నాయకులు ప్రచారం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు, అభిమానులు కొండ దిగువన ఆయన కోసం నిరీక్షించారు. అయితే ఆ్యన తొలి ఘాట్ గుండా కత్తిపూడి బహిరంగ సభకు వెళ్ళిపోవడంతో వారు నిరుత్సాహంతో వెనుదిరిగారు.

రైతులకు మంత్రి రాజా పరామర్శ

ప్రజాశక్తి-కోటనందూరు

తేటగుంట గ్రామంలో భారీ పెనుగాలులకు నష్టపోయిన రైతులను మంత్రి దాడిశెట్టి రాజా బుధవారం పరామర్శించారు. తేటగుంట గ్రామంలో పర్యటించారు. కొబ్బరి రైతులను, అరటి రైతులను, ఇళ్లు కూలిపోయిన కూలిపోయిన వారితో మాట్లాడారు. అనంతరం అధికారులతో మాట్లాడి పంట నష్టం తీవ్రతను అంచనా వేసి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. నష్టపోయిన బాధితులకు అందరికీ ఒక్కొక్కరికీ రూ.5000 నగదు, 5 కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులను మంత్రి రాజా అందజేశారు. ప్రభుత్వపరంగా నష్టపరిహారాన్ని అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌తో చర్చించి రైతులను పూర్తిస్థాయిలో



సాయం అందిస్తున్న మంత్రి రాజా

ఆదుకుంటామనిభరోసా ఇచ్చారు. ఆయన వెంట మండల వ్యవసాయ శాఖ అడ్వైజర్ కమిటీ చైర్మన్ సోడ్రాజు రాంబాబు రాజు, స్థానిక సర్పంచ్ అతి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తొలివిడత 366 మందికి అక్రెడిటేషన్లు

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ జిల్లాలో అర్హత ఉన్న 366 మంది మీడియా ప్రతినిధులకు తొలివిడత అక్రెడిటేషన్లు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ కతికా శుక్లా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9న కలెక్టరేట్‌లో కాకినాడ జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహించామని, మీడియా ప్రతినిధుల నుంచి వచ్చిన ఆన్‌లైన్ దరఖాస్తులు, అర్హతలు, మీడియా సంస్థల అక్రెడిటేషన్ కోటా తదితర అంశాలపై చర్చించినట్లు తెలిపారు. తొలి సమావేశంలో సభ్యులు తీసుకున్న నిర్ణయం మేరకు 366 మందికి అక్రెడిటేషన్లు మంజూరు చేసినట్లు వివరించారు. 2023, మే 31వ తేదీ వరకు 68 మీడియా యూనిట్ల నుంచి వచ్చిన మొత్తం దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి అర్హత మేరకు అక్రెడిటేషన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. 2023, జూన్ 1 నుంచి వస్తున్న దరఖాస్తులను పరిశీలించి రెండో విడత సమావేశంలో అర్హతల మేరకు అక్రెడిటేషన్లు మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ కతికా శుక్లా తెలిపారు.

ఎపిఇఎపి సెట్‌లో ఇద్దరికి ర్యాంకులు

ప్రజాశక్తి-ఏలేశ్వరం, కరప

ఎపి ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఎంసెట్ ఫలితాల్లో ఏలేశ్వరం మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన అనపర్తి సుబ్రహ్మణ్య మనోజ్ విశేష ప్రతిభ కనబరిచాడు. రాష్ట్రవ్యాప్తంగా 209 ర్యాంక్ సాధించాడు. ఇప్పటికే తెలంగాణ ఎంసెట్‌లో 189 ర్యాంకు సాధించిన మనోజ్ ఆంధ్ర ఎంసెట్‌లో కూడా ప్రతిభ కనపరచడం పట్ల తల్లిదండ్రులు సూర్యనారాయణమూర్తి, సత్యశ్రీ ఆనందం వ్యక్తం చేశారు.

రోహన్‌కు 263వ ర్యాంకు

కరప గ్రామానికి చెందిన వడ్డి రోహన్ శివతేజ ఎంసెట్ ఫలితాల్లో 263వ ర్యాంకు సాధించాడని తల్లితండ్రులు వెంకటేశ్వరరావు, సత్య కుమారి తెలిపారు. పాలీసెట్లో రాష్ట్రస్థాయిలో 19వ ర్యాంకు, ఆల్ ఇండియా జెయియి మెయిన్స్‌లో 952 ర్యాంకు సాధించాడు. అతడిని పలువురు అభినందించారు.

సిపిఎం నాయకుల అరెస్టులకు ఖండన

ప్రజాశక్తి-కాకినాడ

పశ్చిమ గోదావరి జిల్లా చించినాడలో పెరుగులంక భూముల్లో అక్రమ తవ్వకాలను నిరసిస్తూ దళితులకు సంఘీభావం ప్రకటించిన సిపిఎం నాయకులను అరెస్టు చేయడాన్ని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు జిల్లా కమిటీ అధ్యక్షుడు బుడితి సురేష్ కుమార్ ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దళితుల భూముల్లో అక్రమ తవ్వకాలను వెంటనే ఆపాలని, దళితులు 40 ఏళ్ల నుంచి సాగు చేసుకుంటున్న భూముల్లో ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు అండతో చేస్తున్న అక్రమ ఇసుక తవ్వకాలను ఆపాలని డిమాండ్ చేశారు.

16న మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఎపి రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక విఎస్ఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో ఈ నెల 16న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు సంస్థ జిల్లా అధికారి డి.హరిశేషు తెలిపారు. ఈ జాబ్ మేళాకు 11 కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై 500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు. నిరుద్యోగులు టెన్త్, ఇంటర్, డిగ్రీ, డిప్లమో, ఐటిఐ, ఎంఫార్మసీ, బి.ఫార్మసీ, డిపార్మసీ ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఎంపికైన వారికి రూ.25,000 ఆ పైన జీతం పొందే అవకాశం ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 9010737998, 8247788247 నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

మాజీ ఎంపిటిసి గంజా లక్ష్మి మృతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు మాజీ ఎంపిటిసి గంజా లక్ష్మి (45) మంగళవారం అర్ధరాత్రి ఆకస్మికంగా మరణించారు. ఆమె కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ ఇంటి వద్ద చికిత్స పొందుతున్నారు. ఆమె భర్త మాజీ ఎంపిటిసి గంజా సూరిబాబును ఎంపిపి రాయుడు సునీత, పలువురు సానుభూతి తెలియజేశారు.

ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తా..

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ డంపింగ్ యార్డ్ నుంచి గంజాయి, ఇతర మత్తు పదార్థాలు ఎగుమతి చేస్తున్నట్టు తనపై మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు చేసిన ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి సవాల్ విసిరారు. బుధవారం తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో కొండబాబు ఎంఎల్ఎగా ఉన్న సమయంలో పోలీసు, రెవెన్యూ శాఖలో అవినీతి అధికంగా పెరిగిపోయిందని అప్పుడే డ్రగ్స్, గంజాయి, భూ అక్రమాలు జరిగాయన్నారు. వాటిని తమ హయాంలో సరిచేస్తున్నామన్నారు. ఎక్కడో గుజరాత్‌లో ఒక వ్యక్తి డ్రగ్స్‌తో దొరికాడని, దానికి కాకినాడ నుంచి డ్రగ్స్ సరఫరా అవుతున్నాయని ముడిపెట్టడం, దీని వెనక తాను ఉన్నానని కొండబాబు చెప్పడంలో అర్థం లేదన్నారు. అక్రమాల సొమ్ముకు అలవాటు పడిన కొండబాబు తనపై లేనిపోని నిరాధార ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. డ్రగ్స్, గంజాయి అమ్మకందారులను అరెస్టు చేయించి నగరంలో మత్తు పదార్థాల నుండి యువత దూరం చేసేందుకు తను ప్రయత్నం చేస్తున్నానన్నారు. కాకినాడలో గంజాయి సరఫరా చేస్తున్న ఆరుగురిని మంగళవారం రాత్రి పోలీసులు అరెస్ట్ చేస్తే వారిలో ఇద్దరు టిడిపితో సంబంధం ఉన్నవాళ్లు ఉన్నారన్నారు. అంతమాత్రాన వారు కొండబాబు అనుచరులంటూ తాను నిరాధారమైన ఆరోపణలు చేయనన్నారు. నగరంలో ఈ ఆగస్టు నెలాఖరుకు ముత్తా గోపాలకష్ణ ఫ్లైఓవర్ పూర్తి చేస్తానని చెప్పారు. వచ్చే ఏడాదికి కాకినాడ నగరంలో వాసులకు నీటి కొరత ఉండదని దానికి అనుగుణంగానే ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామన్నారు. కాకినాడ ఆర్‌డిఒ బివి.రమణ భూ అక్రమాలకు పాల్పడ్డారని అందువల్లనే ఆయన్ని బదిలీ చేయాలని ముఖ్యమంత్రికి చెప్పడంతో బదిలీ చేశారని చెప్పారు. ప్రభుత్వం పారదర్శకంగా పని చేస్తోందన్నారు. ఈ సమావేశంలో ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, కుడా చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న, నాయకులు మీసాల దుర్గాప్రసాద్, చవ్వాకుల రాంబాబు, పసుపులేటి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన

తాళ్లరేవు : పటవల పంచాయతీ బిసి పేటలో మండల పరిషత్ నిధులు రూ.12 లక్షలతో నిర్మించనున్న పైపులైన్ పనులకు ఎంపిపి రాయుడు సునీత శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని వాటర్ ట్యాంక్ వద్ద ఆమె భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి సునీత మాట్లాడారు. పటవల పంచాయతీలో మౌలిక సదుపాయాల కల్పనకు అంకితభావంతో కషి చేస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్ రూ.36 లక్షలతో సిసి రోడ్డు నిర్మించినట్లు తెలిపారు. రూ.18 లక్షలతో అభివద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, స్థానిక సర్పంచ్ పినపోతు కామేశ్వరరావు పాల్గొన్నారు.

కొనసాగిన జాతీయ నాటిక పోటీలు

కాకినాడ కార్పొరేషన్ : సమాజంలో అనేక రుగ్మతలు ఉన్నాయని వాటిని నాటకాలు ద్వారా చూపించి సమాజానికి ఎంతో మేలు చేస్తున్నాయని పలువురు అన్నారు. బుధవారం కాకినాడ యంగ్మెన్స్ హ్యాపీ క్లబ్లో కాకినాడ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రథమ జాతీయ స్థాయి నాటికల పోటీలు మూడో రోజు బుధవారం కొనసాగాయి. క్లబ్‌లో ఎం.ప్రసాద మూర్తి కళా ప్రాంగణంలో ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాటక సమాచార అధ్యక్షుడు బుద్దాల వెంకట రామారావు హాజరై ప్రసాద్ మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి సతీష్, సి.స్టాలిన్, కె.కృష్ణారావు పాల్గొన్నారు.

విద్యా కానుక కిట్ల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం, కాజులూరు

పెద్దాపురం మండలం తూర్పుపాకలు మండల పరిషత్ పాఠశాలలో బుధవారం హెచ్ఎం కె.మమత అధ్యక్షతన జరిగిన సభలో సర్పంచ్ పడాల అన్నపూర్ణ ఆధ్వర్యంలో జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ వేమిశెట్టి వెంకటేశ్వర్లు, పంచాయితీ కార్యదర్శి ధర్మరాజు, పి.వీర్రాఘవులు, ఉపాధ్యాయులు నాగరత్నం, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కాజులూరు మండలం కుయ్యేరు జిల్లా పరిషత్ పాఠశాలలో జెడ్‌పిటిసి సభ్యుడు వనుం వెంకటసుబ్బారావు జగనన్న విద్యా కానుక కిట్లను విద్యార్థులకు అందించారు. పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించారు.సర్పంచ్ పిల్లి కృష్ణమూర్తి, ఎంఇఒ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి ప్రతాప్ కుమార్ పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు సత్కారాలు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్


సామర్లకోట బచ్చు ఫౌండేషన్ మునిసిపల్ హైస్కూల్లో పదోతరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను హెచ్ఎం తోటకూర సాయి రామకష్ణ అధ్యక్షతన బుధవారం సత్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కౌన్సిలర్ బలుసు వాసు విద్యా పరంగా, క్రీడా పరంగా, ఆల్ రౌండ్ ప్రతిభ చూపుతున్న బచ్చు ఫౌండేషన్ స్కూల్ హెచ్ఎం, సిబ్బంది కషిని అభినందించారు. స్కూల్ టాపర్స్‌గా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులను పేరెంట్స్ కమిటీ చైర్మన్ చందలాడ శ్రీనివాసరావు విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేశారు. అనంతరం ఉపాధ్యాయులు వి.రాజు, జి.గోవిందు, కెవివి.సత్యనారాయణ, క్లాస్ టీచర్ కె.అరుణను పేరెంట్స్ కమిటీ, హెచ్ఎం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు తాళ్లూరి వైకుంఠం, ఎఎల్‌వి.కుమారి, పిఎఎస్.లక్ష్మి, ఎస్.గణేష్, ఎం హరి కిరణ్, ఎఎస్‌కె గాంధీ పాల్గొన్నారు.

జెడ్‌పి సిఇఒగా రమణారెడ్డి నియామకం

ప్రజాశక్తి-కాకినాడ

ఉమ్మడి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారిగా ఎ.రమణారెడ్డి నియమితులయ్యారు. బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ కతికా శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇప్పటివరకు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఒగా పని చేశారు.

కార్టూ'నిజం'



ఎపిలో మన పార్టీ పరిస్థితి కూడా రుతుపవనాల్లాగే ఉంది సార్..!!

యువత సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-పిఠాపురం

ప్రయువత సేవా దక్పథాన్ని అలవర్చుకోవాలని పిఠాపురం ఎంఎల్ఎ పెండెం దొరబాబు అన్నారు. మండలంలోని ఎఫ్‌కె.పాలెంలో సచివాలయం భవనం వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి కాలంలో ఎక్కడికక్కడ రక్తం నిల్వలు నిండుకున్న నేపథ్యంలో ఈ గ్రామ యువత ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. ఇటువంటి కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని సేవలను కొనసాగించాలన్నారు. కరోనా కష్టకాలంలో మందులు, శానిటైజర్లు, నిత్యావసర సరుకులను అందించి వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. చేయూత సంస్థ రవి కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం తలసేమియా వ్యాధికి గురై అనేకమంది చిన్నారులు రక్తం కొరతతో ప్రాణాలను కోల్పోయే స్థితికి చేరారన్నారు. ఈ నేపథ్యంలో యువత ముందుకు వచ్చి ఇటువంటి కార్యక్రమాలు ద్వారా రక్తదానం చేయడం చెప్పుకోదగ్గది అన్నారు. పిఠాపురం సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ మాట్లాడుతూ యువత రక్తం కొరత ఉన్న నేపథ్యంలో ఇటువంటి కీలకమైన సమయంలో రక్త దానం చేయడం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ

పిఠాపురం ఎంపిపి కన్నబత్తుల కామేశ్వరరావు, ఎఫ్‌కె.పాలెం, విరవ సర్పంచులు ముమ్మిడి మహాలక్ష్మి శేఖర్, నడిగట్ల చింతలరావు విరవాడ ఎంపిటిసి అడపా రఘు, శ్రీపాద శ్రీవల్లభ మహాసంస్థానం చైర్మన్ రెడ్డెమ్ జనార్దన్ రావు, పిఠాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ బాలిపల్లి రాంబాబు, భరోసా ఫౌండేషన్ కడిమిశెట్టి శేషారెడ్డి, జనతా ఫౌండేషన్ జమ్ము వచ్చి రక్తదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ముమ్మిడి వెంకన్నబాబు, జవ్వాది కష్ణ మాధవరావు, జవ్వాది రమేష్, అనసూయ గోపి, పాలెపు శివ, కందిమళ్ల రవి కుమార్, ముడుగు రాజబాబు, వెంపటాపు వెంకటేష్,రామిరెడ్డి రాజా, ముమ్మిడి సతీష్, పెదిరెడ్ల చిట్టి, శివ, వీరబాబు, సూరిబాబు, కుక్కుటేశ్వరరావు, లక్ష్మణ్, కాశి పాల్గొన్నారు.

బాధిత రైతులకు పరామర్శ

ప్రజాశక్తి-కోటనందూరు

తుని రూరల్ తేటగుంటలో భారీ వర్షాలు పెనుగాలుల వల్ల నష్టపోయిన రైతులను బుధవారం టిడిపి నాయకులు యనమల కృష్ణుడు, పొలనాటి శేషగిరి, మోతుకూరి వెంకటేష్ పరామర్శించారు. బాధిత రైతులతో, ఇల్లు కూలిపోయిన బాధితులతో మాట్లాడి ఓదార్చారు. భారీ వర్షం భారీ పెనుగాలులో వర్షాల వల్ల చేతికి అందువచ్చిన సుమారు 80 ఎకరాల్లో అరటి తోట నేలమట్టం అయిందని, సుమారు 120 ఎకరాల కొబ్బరి తోట పూర్తిగా దెబ్బతిందని, మామిడి తోటలో మామిడికాయలు గాలులకు రాలిపోయాయని, ఇంటి పైకప్పులు పెంకులు, రేకులు గాలికి ఎగిరిపోయని బాధితులు టిడిపి నాయకులకు వివరించారు. ఈ సందర్భంగా యనమల కృష్ణుడు మాట్లాడుతూ అకాల వర్షాలు, పెనుగాలుల వల్ల నష్టపోయిన బాధిత రైతులను ఇల్లు కోల్పోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించి ఇల్లు కూలిపోయిన వారికి నూతనమైన గహాలను ప్రభుత్వం నిర్మించే వాళ్ళని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గాది వరహాలు బాబు, సోడిశెట్టి శేషగిరి, పోతల రాంబాబు, జక్కన రామునాయుడు పాల్గొన్నారు.

జగన్నాథపురంలో గడపగడపకూ..

ప్రజాశక్తి-కోటనందూరు

జగన్నాథపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి దాడిశెట్టి రాజా తన కుమారుడు శంకర్ మాలిక్‌తో కలిసి బుధవారం పర్యటించారు. నాలుగేళ్ల జగన్ పరిపాలనలో చేసిన మేళ్లను శంకర్ మాలిక్ ప్రజలకు వివరిస్తూ, తన తండ్రి మంత్రి రాజా చేసిన అభివద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. అనంతరము కోటనందూరులో ప్రజా వైద్యశాలలో ప్రపంచ రక్త దాన దినోత్సవ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం శంకర్ మాలిక్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాలిక్ మాట్లాడుతూ మంత్రి రాజాకు మూడోసారి హ్యాట్రిక్ విజయాన్ని అదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఇందిరా ప్రియదర్శిని, లగుడు శ్రీనివాస్, ఏలూరు బాలు, జగతాలకోట సత్తిబాబు, బంటుపల్లి గంగాధర్, లోవ దేవస్థానం చైర్మన్ గొర్ల అచ్చినాయుడు, సొసైటీ చైర్మన్ గొర్ల రామచంద్రరావు, లంక ప్రసాద్, సర్పంచులు బంటుపల్లి వెంకటేశ్వరరావు, ఉపేంద్ర, జగటాల వీరబాబు, గరిసింగు దొరబాబు, కొరుప్రోలు కృష్ణ, ఉల్లూరు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

హుండీల ద్వారా రూ.28,32,802 ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలం తిరుపతిలోని శ్రీ శంగార వల్లభ స్వామి ఆలయ హుండీలను లెక్కించగా రూ.28,32,802 ఆదాయం సమకూరిందని ఆలయ ఇఒ పులి నారాయణమూర్తి తెలిపారు. 78 రోజులకు సంబంధించి హుండీలను దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సమక్షంలో తెరిచారన్నారు. స్వామి వారి హుండీల ద్వారా రూ.22,11,227, అన్నదాన హుండీల ద్వారా రూ.6,21,575 సమకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు, ప్రజలు పాల్గొన్నారన్నారు.

నేరాలు ఘోరాలు

గంజాయి కేసుల్లో పలువురి అరెస్టు

ప్రజాశక్తి- కాకినాడ కార్పొరేషన్

కాకినాడలో గంజాయి కేసుల్లో ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేసి రూ.1,25,000 విలువైన గంజాయి స్వాధీనం చేసుకున్నట్టు ఎస్‌డిపిఒ పి.మురళీకృష్ణారెడ్డి పేర్కొన్నారు. కాకినాడ ఒకటో పట్టణ పరిధిలో గంజాయి అమ్మకం సమాచారం మేరకు వీరిని అరెస్టు చేసినట్టు తెలిపారు.

పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని వెలగతోడు గ్రామంలోని కూల్‌డ్రింక్ షాపులో నిల్వ ఉంచిన రూ.57 వేల విలువైన 1300 కేజీల పిడిఎస్ బియ్యాన్ని బుధవారం విజిలెన్స్ అధికారులు దాడి చేసి స్వాధీనం చేసుకున్నారు. ఎలక్ట్రిక్ కాటాను స్వాధీనం చేసుకుని దుకాణ యజమానిపై 6 ఎకేసు నమోదు చేశారు. ఈ తనిఖిలలో విజిలెన్స్ అధికారులు కె.కుమార్, ముత్యాలు నాయుడు, రెవిన్యూ, సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు.

మంటల్లో పడిన వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-గోపాలపురం

మంటల్లో పడి ఒక వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం గోపాలపురం డంపింగ్ యార్డ్ వద్ద చోటు చేసుకుంది. గోపాలపురం గ్రామానికి చెందిన నెర్సు సుధాకర్ బైకుపై చెరువు వద్దకు వెళు తుండగా ఎదురుగా వస్తున్న మరో బైకున ఢీకొన్నాడు. దీంతో సుధాకర్ ఒక్కసారిగా డంపింగ్ యార్డ్ మంటల్లో పడిపోయాడు. ఎదురుగా వస్తూ ఢీకొన్న వ్యక్తి పరారయ్యాడు. సుధాకర్‌ను స్థానికులు గమనించి గోపాలపురం ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా డాక్టర్ చైతన్య రాజు క్షతగాత్రుడు కి వైద్య సేవలు అందించినట్లు తెలిపారు.

టిడిపి బలోపేతానికి కృషి చేయాలి

ప్రజాశక్తి-చాగల్లు

తూర్పు గోదావరి జిల్లాలో టిడిపిని బలోపేతం చేయటానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని రాజమహేంద్రవరం పార్లమెంటు నియోజకవర్గం టిడిపి అధ్యక్షులు మాజీ మంత్రి కొత్తపల్లి ఎస్ జవహార్ అన్నారు. బుధవారం చాగల్లులో మిత్రుడు కోడి నాగేశ్వరరావు నూతన గ్రహాన్ని జవహర్ సందర్శించి పలురు కార్యకర్తలు నాయకులను కలసి నట్లు తెలిపారు. ఈసందర్భంగా దుబాయిలో ఎన్‌టిఆర్ శతజయంతి వేడుకల్లో అతిథిగా పాల్గొన్నందుకు ఎన్ఆర్ఐ టిడిపి తరపున ఘనంగా సత్కరించి జ్ఞాపికను కోడి నాగేశ్వరరావు అందజేశారు. నాగేశ్వరరావును పార్టీ అభిమానిగా పార్టీ లోకి రావాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో కరిటూరి సతీష్, బూరుగుపల్లి వీర్రాఘవులు కోడి శ్రీనివాసరావు, పోలిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యాన రక్తదానం

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక లెక్చరర్స్ కాలనీలోని రోటరీ క్లబ్ ఆవరణలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ నేషన్ ఫౌండేషన్ అధ్యక్షుడు తోట రామకృష్ణ, బొలిశెట్టి రామ్‌కుమార్, అల్లు ప్రసాద్, మద్దుల వేణు, రెడ్డి, పి.లక్ష్మణ్, పాణంగిపల్లి చలపతిరావు, కొత్త వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ ఆర్‌డిఒగా సత్యనారాయణ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ ఆర్‌డిఒగా ఎన్‌వివి.సత్యనారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఆర్‌డిఒగా పని చేసిన ఎన్‌వి.రమణను సరెండర్ చేశారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిషత్ సిఇఒగా ఉన్న ఎన్‌వివి.సత్యనారాయణను ఆర్‌డిఒగా ప్రభుత్వం నియమించింది. రమణ కాకినాడ ఆర్‌డిఒగా వచ్చి ఏడాది కాకుండానే ఎటువంటి పోస్టింగ్ ఇవ్వకుండా ప్రధాన కార్యాలయానికి అటాచ్ చేయడం వెనక రాజకీయ కోణం ఉందని పలువురు అధికారులు పెదవి విరుస్తున్నారు. ముక్కుసూటిగా పని చేసిన రమణను జిల్లాల్లో రాజకీయ నాయకుల ఒత్తిడితో బదిలీ చేసినట్లు సమాచారం.

గండేపల్లి పిహెచ్‌సిలో తనిఖీలు

ప్రజాశక్తి-గండేపల్లి

మండల కేంద్రమైన గండేపల్లి పిహెచ్‌సిలో జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారి రమేష్ బుధవారం తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని పరిశీలించారు. గండేపల్లి ఉపకేంద్రం, అంగన్వాడీ సెంటర్ సందర్శించారు. వ్యాధి నిరోధక కార్యక్రమాన్ని పరిశీలించి తగు సూచనలు చేసినారు. ఎన్‌టి.రాజపురంలో కుటుంబ డాక్టర్ కార్యక్రమం, ఆశా యాప్ పనితీరును పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో పి.సరిత, ఐ.సౌమ్య, కె.వినరేష్, సిహెచ్‌ఒ శర్మ, పిహెచ్‌ఎన్ రూతమ్మ, హెచ్‌వి హెలినా, హెచ్‌ఎస్ చెల్లారావు పాల్గొన్నారు.

అంకితభావంతో పని చేస్తే గుర్తింపు

ప్రజాశక్తి-కోటనందూరు

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు సాధ్యమని ఎంఇఒ ఎ.శ్రీనివాసరావు తెలిపారు. మండల విద్యాశాఖలో సిఆర్‌పి పసకడుగుల బాబ్జి 1998 డిఎస్‌సిలో ఉపాధ్యాయునిగా ఎంపికవడంతో ఉపాధ్యాయునిగా విధుల్లోకి చేరుతున్న సందర్భంగా వీడ్కోలు సభలో బాబ్జిని ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సంపాదించాలనే 25 ఏళ్ల కల ఇప్పుడు నెరవేరిందని బాబ్జి ఆనందం వ్యక్తం చేశారు. అంకితభావంతో పనిచేస్తే ప్రతిఫలం పొందొచ్చని బాబ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్, మల్లేష్, లోవరాజు, గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

మట్టి ట్రాక్టర్ల సీజ్

ప్రజాశక్తి-సీతానగరం

సీతానగరం మండలం చీపురుపల్లి గ్రామం చెవాకుల చెరువు నుండి అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న రెండు మట్టి ట్రాక్టర్లను సీతానగరం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గత పదిహేను రోజులుగా అక్రమ మట్టి తవ్వకాలు జరుపుతున్న మట్టి మాఫియా. అక్రమ మట్టి తవ్వకాలు పై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు పలుమార్లు అధికారుల దష్టికి తీసుకెళ్లారు. పట్టుకున్న అక్రమ మట్టి ట్రాక్టర్లు పై స్థానిక పోలీసులు ఎలాంటి చర్యలు చేపడతారనే విషయం పై ప్రజాసంఘాలు ఎదురుచూస్తున్నాయి.

ముగిసిన వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం

ప్రజాశక్తి -గోకవరం


శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు

మండల కేంద్రమైన గోకవరం శాఖా గ్రంథాలయంలో ఈ నెల8న ప్రారంభమైన వేసవిజ్ఞాన శిక్షణ శిబిరం బుధవారంతో ముగిసింది ఈ శిబిరం శాఖ గ్రంథాలయం లైబ్రేరియన్ కె.ప్రియదర్శిని ఆధ్వర్యంలో నిర్వహించారు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గోకవరం ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబు గ్రంథాలయం అభివద్ధి కమిటీ చైర్మన్ డి.మెహర్ బాబా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ విజ్ఞాన వికాశానికి మనోవికాశానికి గ్రంథాలయాలు జ్ఞాన నేత్రాలుగా దోహదపడతాయన్నారు అనంతరం 35 రోజులు రాయడం కథలు చెప్పడం చిత్రలేఖనం పలు అంశాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రశంస పత్రాలు అందజేశారు విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులకు ప్రశంస పత్రాలతో పాటు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సుంకర వీరబాబు, కర్రి సూరరెడ్డి, తోలేటి రాంప్రసాద్, యేసు రత్నం విద్యార్థులు పాల్గొన్నారు

నీట్‌లో 'శశి' విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి- ఉండ్రాజవరం


ర్యాంకర్లతో శశి సంస్థల యాజమాన్యం

నీట్ 2023లో శశి వేలివెన్నుకు చెందిన విద్యార్థులు జాతీయస్థాయిలో అసాధారణ ర్యాంకులతో మరోసారి తమ సత్తా చాటారని శశి విద్యాసంస్థల చైర్మన్ బూరుగుపల్లి రవికుమార్ బుధవారం తెలిపారు. వివిధ కేటగిరీలలో 720 మార్కులకు గాను వై.కీర్తి 706 మార్కులతో ఆల్ ఇండియా 15వ ర్యాంక్, 700 మార్కులతో ఎం.నితిన్ వర్మ ఆల్ ఇండియా 18వ ర్యాంక్ సాధించారన్నారు. వీరితోపాటు కె.లక్ష్మీ ప్రణతి ఆల్ ఇండియా 102 వ ర్యాంకు, పి.పూజిత మధువాణి 103వ ర్యాంక్, జి.భాగ్యశ్రీ 204, ఎం.సంతోష్ 513, కె.ఆనందసాగర్ 636, కె.రమా రైని 757, ఎం.భాను అభిషేక్ 973, బి.రాకేష్ జయవర్ధన్ 982 ర్యాంకులు సాధించారన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులను శశి విద్యా సంస్థల వైస్ చైర్మన్ లక్ష్మీ సుప్రియ ప్రశంసించారు.

విద్యార్థులకు కళ్లద్దాల అందజేత

ప్రజాశక్తి గోపాలపురం

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బుధవారం ఉచిత కళ్ళజోళ్ళు అందజేశారు. ఈ సందర్భంగా కంటి వైద్యులు చక్రవర్తి మాట్లాడుతూ జగనన్న కంటి వెలుగులో భాగంగా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో గత ఏడాది నవంబర్, డిసెంబర్ నెలలో గోపాలపురం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వెలుగు స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జగన్నాధపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కరిచర్లగూడెం మదర్స పాఠశాలలోని సుమారు 2100 మందికి విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కంటి పరీక్షలు లో కంటి సమస్యలు ఉన్నవారికి గుర్తించి సుమారు 173 మందికి విద్యార్థులకు కళ్లద్దాలు అందించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు కంటి సమస్యలు నివారించేందుకు పలు జాగ్రత్తలు తీసుకోవాలని, కావలసిన పౌష్టికాహారం, ఆకుకూరలు తీసుకోవాలని ఆయన సూచించారు. వెలుగు స్కూల్ ప్రిన్సిపాల్ ఉమాదేవి, పి.సోమశేఖర్, సిఆర్పి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లకు సేవా పురస్కారాలు

పెద్దాపురం : మండల పరిధిలోని గుడివాడ, సిరివాడ గ్రామాల వాలంటీర్లకు బుధవారం రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు సేవా పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వాలంటీర్లను శాలువాలు, పూలమాలలతో సన్మానించి ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెంకే సత్యవతి, కనపర్తి సీమదొర, పంచాయతీ కార్యదర్శి ఎ.భారతి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు వినుకొండ వీర విష్ణు చక్రం, గోపు మురళి, నాగబోయిన రాజబాబు, కనపర్తి బాబి, మద్దూరి వెంకటేశ్వరరావు, కనపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

18 నుంచి పెద్దాపురం మరిడమ్మ జాతర

ప్రజాశక్తి - పెద్దాపురం

ఈ నెల 18వ తేదీ నుంచి జూన్ 24 వ తేదీ వరకు 37 రోజులపాటు పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలు వైభవంగా జరుగుతాయని ఆలయ అనువంశిక ధర్మకర్త డాక్టర్ చింతపల్లి బ్రహ్మాజీ, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్‌.రామ్మోహన్‌రావు తెలిపారు. ఈ జాతరలో భాగంగా ఈనెల 17వ తేదీ రాత్రి జాగరణ ఉత్సవం వైభవంగా జరుగుతుందన్నారు. ఈ జాగరణ ఉత్సవంలో అమ్మవారి ఉత్సవ మూర్తిని విద్యుత్ దీపాలతో అలంకరించి పురవీధుల్లో ఊరేగిస్తారన్నారు. ఈ ఉత్సవంలో అమ్మవారి గరగల నత్యాలు, మహిళల గరగ నాట్యాలు, ప్రాచీన జానపద కళా రూపాలైన తప్పెటగుళ్ళు, పెద్ద పులాటలు, కర్ర సాములు, కోలాటాలు, శూలాల సంబరం, పొడవు కాళ్ల-బుట్ట బొమ్మలు, నాద స్వరాలు ప్రదర్శిస్తారన్నారు.

విద్యుత్ ఛార్జీలతో ప్రజలపై భారం

కడియం : రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ వీవర్జీలు పెంచి ప్రజలపై భారం మోపిందని జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ప్రత్తిపాటి రామారావు చౌదరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం 2019 లో అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రం మిగులు విద్యుత్‌లో ఉందన్నారు. ఈ నాలుగేళ్లలో 8 సార్లు విద్యుత్ చార్జీలను పెంచి ప్రజల నడ్డి విరిచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్ చార్జీలు, వినియోగ చార్జీలు, పాత బకాయిల రికవరీ పేరుతో ప్రజలపై వైసిపి ప్రభుత్వం భారం వేసిందన్నారు. టిడిపి పాలనలో ఒక్కసారి కూడా ఛార్జీలు పెంచలేదని స్పష్టం చేశారు.

పూర్వ విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

రాయ భూపాలపట్నం జిల్లా పరిషత్ హైస్కూల్ లో 2003లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తమతో చదువుకున్న స్నేహితురాలికి ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్‌బి.కొత్తూరు గ్రామానికి చెందిన ఆమెకు తమకు హైస్కూల్లో చదువు నేర్పిన రిటైర్డ్ హెచ్‌ఎం ఎండ్రు రామారావు ద్వారా నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధు, నరేష్, వరాలరావు, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

2000 మందికి అన్నసమారాధన

ప్రజాశక్తి-ఉండ్రాజవరం

కాల్దారి గ్రామ పొలిమేరలో వేంచేసిఉన్న కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా గ్రామ రైతులు అన్నసమారాధన బుధవారం నిర్వహించారు. నిడదవోలు మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు పాల్గొని మాట్లాడుతూ రైతులకు, కాల్దారి గ్రామ ప్రజలతోపాటు మండల ప్రజలకు అమ్మవారు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. నంతరం ఆలయం వద్ద కోలాటం ప్రదర్శిస్తున్న కళాకారులు, బాలబాలికలను కలిసి, వారిని అభినందించారు. ప్రతి ఏడాది వేసవి అనంతరం కాలువలకు నీళ్లు వచ్చే సమయంలో వార్షికోత్సవం నిర్వహిస్తుం టారన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 2000 మంది గ్రామస్తులు పాల్గొన్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

గోకవరం మండలం తిరుమలాయపాలెంలో తొలగించిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విశ్వజన కళామండలి జిల్లా అధ్యక్షులు వడ్డి ఏడుకొండలు, కెవిపిఎస్ మండల అధ్యక్షులు విప్పర్తి శ్రీనివాస్ మాట్లాడారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తుండగా పెత్తందారులు, పోలీసులు సహకారంతో దళిత పేటలో విద్యుత్ సరఫరాను నిలుపుదల చేసి విగ్రహాన్ని తొలగించడం దారుణమన్నారు. పోలీసులు అంబేద్కర్ విగ్రహానికి రక్షణ కల్పించకపోగా నిందితులనతో చేతులు కలపడం హేయమైన చర్య అన్నారు. పైగా విధులకు ఆటంకం కింద పోలీసులు కేసులు పెట్టడం దారుణం అన్నారు. వెంటనే కేసులు ఉపసంహరించాలన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు వరుపుల సత్యప్రభ సాయం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ప్రత్తిపాడు మండలం చినశంకర్లపూడిలో ఇటీవల తాటాకిల్లు దగ్ధమైన ఘటనలో బాధితుడు పులగపూడి రాజులు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని టిడిపి ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరుపుల సత్యప్రభ డిమాండ్ చేశారు. బుధవారం బాధితులను ఆమె పరామర్శించారు. నగదు బియ్యం నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇల్లు దగ్ధం కావడంతో ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యం, నిలువుంచుకున్న నగదుతో పాటు గహోపకరణాలు మొత్తం దగ్ధమయ్యాయన్నారు. ఆమె వెంట టిడిపి నాయకులు ముదునూరి మురళీకష్ణంరాజు, తదితర నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

52 అక్రమ మోటార్ల తొలగింపు

ప్రజాశక్తి - తాళ్లరేవు

గాడిమొగ పంచాయతీ పెదవలసల గ్రామంలో పంచాయతీ సిబ్బంది, కోరంగి పోలీసులు 52 అక్రమ మోటార్లను తొలగించారు. అక్రమ మోటార్ల వల్ల తాగునీరు సరఫరాలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పెద్దవలసల గ్రామ ప్రజల ఫిర్యాదు మేరకు గ్రామంలోని అక్రమ మోటార్లను తొలగించినట్లు పంచాయతీ కార్యదర్శి విజెవి.రమణ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పెదవలసల గ్రామంలో కోరంగి పోలీసులు, పంచాయతీ సిబ్బంది ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. అక్రమ మోటర్లు తొలగిస్తుండగా స్థానికులకు పంచాయతీ సిబ్బందికి కొంత వాగ్వాదం తలెత్తి ఘర్షణ వాతావరణం నెలకొంది.

రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చు

ప్రజాశక్తి-ఏలేశ్వరం

రక్తదానం ద్వారా ప్రాణాపాయంలో ఉన్న ముగ్గురిని కాపాడవచ్చని ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శైలజ అన్నారు. ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా వివేకానంద సేవా సమితి బుధవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ శిబిరంలో 21 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు చిన్నారావు, సౌజన్య, పి మధు, వివేకానంద సేవా సమితి సభ్యులు మైరాల నాగేశ్వరరావు, పి.కృష్ణ, రాము శ్రీను, బస్సా శివరామకష్ణ తదితరులు ఉన్నారు.

రామాలయం అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం జె.తిమ్మాపురం గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం నిధులు రూ.10 లక్షలతో నిర్మించనున్న రామాలయం నిర్మాణానికి బుధవారం రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గోపు మురళి, నాగబోయిన రాజబాబు, కుండల ప్రసాద్, నల్లల గోవిందు తదితరులు పాల్గొన్నారు.

'కెఎస్‌ఎన్' విద్యార్థుల ప్రతిభ

సామర్లకోట రూరల్ : తాజాగా విడుదలైన ఎపిఇఎపి సెట్ ఫలితాల్లో సామర్లకోట 'కెఎస్‌ఎన్' జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆర్ రాధాకష్ణ విలేకరులతో మాట్లాడుతూ తమ కళాశాల నుంచి కెవిఎస్ శ్రావణ్ (2830), ఎస్‌జికె.మణికీర్తి (3172) రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినట్లు చెప్పారు. విద్యశ్రీ (5013), దీపక్ వర్ధన్ (7003), అమూల్య (8582), నవ్య ప్రియదర్శిని (9056) ర్యాంకులతో పాటు మరింత మంది విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా వారికి తర్ఫీదునిచ్చిన ఉపాధ్యాయ సిబ్బందిని కళాశాల ప్రిన్సిపల్ ఆర్.రాధాకష్ణ, కరస్పాండెంట్ కేఎస్ఎన్, డైరెక్టర్ పి శ్రీను, ఎఒ జె.వెంకటేశ్వరరావు తదితరులు అభినందించారు.

పైడిమెట్ట ద్వారా సాగునీటి విడుదల

తాళ్లపూడి : ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులను అన్ని విధాల ఆదుకుంటూ సాగుకు అవసరమైన సమయంలో నీటిని విడుదల చేస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదేనని వైసిపి మండల శాఖ అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వరరావు అన్నారు. పైడిమెట్ట ఎత్తిపోతల పథకం నుండి స్విచ్ ఆన్ చేసి సాగునీటిని కాకర్ల వెంకటేశ్వరరావు బుధవారం విడుదల చేశారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

ఆలమూరు : అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి కొత్తపేట నియోజకవర్గ కాకతీయ కమ్మ మహాజన సేవా సంఘం రూ.3లక్షల 70 వేల సాయం అందించింది. మడికికి చెందిన జాస్తి బాబురావు కూలిపని చేస్తాడు. గత మూడు నెలల క్రితం జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయారు. బాబురావు భార్య ఇందిర అగ్ని ప్రమాదంలో చిక్కుకుని గాయాలపాలయ్యింది. ఆ కుటుంబానికి కొత్తపేట నియోజకవర్గ కాకతీయ కమ్మ మహాజన సేవా సంఘం అండగా నిలిచింది. సంఘ గౌరవ అధ్యక్షులు వంటిపల్లి పాపారావు, అధ్యక్షులు దొడ్డపనేని త్రినాధరావు ఆధ్వర్యంలో అప్పట్లో కొంత నగదును అందజేశారు.

యానాం వార్తలు


పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

పాఠ్య పుస్తకాలు, సైకిళ్లు పంపిణీ

పాఠశాలలు తెరిచిన నేపథ్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. స్థానిక రాజీవ్ గాంధీ గవర్నమెంట్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, మహాత్మా గాంధీ బాయ్స్ హైస్కూల్ తదితర పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆర్‌ఎఒ మునిస్వామి, విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్ వీటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు సన్మానం

స్థానిక కనకాలపేట కామిశెట్టి పరశురామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రవేశ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం విద్యార్థుల తల్లిదండ్రులకు సమావేశం ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని కెఎస్,.లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను తల్లిదండ్రులకు వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని అన్ని ఉచితంగా అందిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేమి ప్రభుత్వ పాఠశాలలేనని వివరించారు. 2022-23 10వ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన దంగేటి వంశీ ప్రియ, గొర్రెల లక్ష్మీప్రియాంక, మీసాల నవ్యశ్రీలను అభినందించారు.

సుగర్ వ్యాధిపై అవగాహన

యానాం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక గాజుల గార్డెన్‌లోని మినీ ఫంక్షన్ హాల్లో బుధవారం సుగర్ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. కాకినాడ స్నేహ హాస్పిటల్ డాక్టర్ రామ స్వరూప్ జవహర్ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ బి.నవీన్, సెక్రటరీ ఎం.సహదేవరాజ్, ట్రెజరర్ బి.శ్రీనివాస్, లయన్స్ క్లబ్ యానాం పిల్లారాయ ప్రెసిడెంట్ పులవర్తి శ్రీను పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింటు అయిన తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, చర్చ్‌పేట, డోరు నెం. 43-8-30/1 రు కాపురస్తులు **కౌలూరి (లేటు) విలియమ్ కేరీ సుధాకర్** గారి కుమారుడు **కౌలూరి రిచేర్డ్ రాహుల్** (వయస్సు 34 సం॥రంలు) **రిచేర్డ్ రాహుల్** అను వారు యిచ్చిన సంజాయిషీ మీద తెలియచేయునది ఏమనగా,

నా క్లయింట్ యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని **రేలంగి రఘుబాబు** గారి కుమార్తెలు అయిన **రేలంగి లిఖిత** మరియు **రేలంగి మౌనిక** అను వారల వద్ద నుండి కొనుగోలు చేయుటకు నిర్ణయించుకుని ది.వి. 01-06-2023 సం॥రం తేదీన అగ్రిమెంట్ వ్రాయించుకుని అడ్వాన్సు ఇచ్చి ఉన్నారు.

దిగువ షెడ్యూలు ఆస్తి మట్టా చంటి ఎలియాస్ సత్తిరాజు వగైరాలు ది. 02-09-1988 సం॥రం తేదీన వ్రాయించి రాజమండ్రి సబురిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం నెం. 6308/1988 రుగా రిజిష్టరు చేయించిన క్రయ దస్తావేజు రీత్యా పిన్నం రాజు శేష సూర్యప్రభ గారికి దఖలుపడి వారు ది. 10-05-2004 సం॥రం తేదీన వ్రాయించి రాజమండ్రి సబురిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం నెం. 3101/2004 రుగా రిజిష్టరు చేయించిన క్రియ అగ్రిమెంటు జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజు రీత్యా వారి అగ్రిమెంటు హోల్డర్‌లు జి.పి.ఏ. ఏజెంట్లు అయిన రంభ శివప్రసాద్ మరియు నవీన్‌కుమార్ గార్లు ది. 14-11-2022 సం॥రం తేదీన వ్రాయించి పిడింగొయ్యి సబ్‌రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం నెం. 8636/2022 రుగా రిజిష్టరు చేయించిన క్రయ దస్తావేజు రీత్యా సదరు రేలంగి లిఖిత మరియు మౌనిక గార్లకు దకలు పడినదనిన్ని, సదరు షెడ్యూల్ ఆస్తిని గురించి ఎవరికీ అయిననూ ఎటువంటి హక్కులు, క్లయిములు, తనఖాలు వగైరాలు వున్న యెడల ఈ ప్రకటన తేదీ లగాయితు వారము (7) రోజులలో వ్రాత పూర్వకముగా ఈ క్రింది చిరునామాకు తెలియచేయవలసిందిగా కోరడమైనది. తదుపరి వచ్చు ఎటువంటి క్లయిమ్స్ నా క్లయింట్‌ను ఏవిధముగాను బైండ్ చేయవని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

__షెడ్యూలు:__ తూర్పుగోదావరి జిల్లా, పిడింగొయ్యి సబ్-రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరిన, పిడింగొయ్యి గ్రామపంచాయితీకి చెందిన రాజమహేంద్రవరం రూరల్ మండలం, పిడింగొయ్యి గ్రామం తాలూకు జిరాయితీ మెరక యస్.నెం. 284/20 ర్కు **ఆర్.యస్. నెం. 476** రు దాఖలా భూమిన్ని, **ఆర్.యస్. నెం. 284/21** ర్కు **ఆర్.యస్. నెం. 477** రు దాఖలా భూమిన్ని యీ రెండు నెంబర్లు దాఖలా మిగతా ఆస్తిన్ని వెరశి య. 11-03 ట్లు భూమిన్ని యితరులతో కలిపి డి.టి.సి.పి.ఎ.పి హైదరాబాద వారిచే యల్.పి. నెం. 110/1988 రుగా అప్రూవ్ కాబడిన లే-అవుట్ ప్లాను దాఖలా ప్లాట్లులో ప్లాటు నెం. 15 రు చ॥గ॥ 267 లు ఖాళీ స్థలమునకు హద్దులు, కొలతలు వివరం.

తూర్పు: అ. 40-0లు లే-అవుట్ ప్లాను దాఖలా అ. 33-0 లు వెడల్పు గల రోడ్డు.
దక్షిణం: అ. 60-0లు లే-అవుట్ ప్లాను దాఖలా అ. 40-0లు వెడల్పు గల రోడ్డు.
పడమర: అ. 40-0లు లే-అవుట్ ప్లాను దాఖలా ప్లాటు నెం. 14రు స్థలము.
ఉత్తరం: అ. 60-0లు లే-అవుట్ ప్లాను దాఖలా ప్లాటు నెం. 16రు స్థలము.

యీ హద్దుల మధ్య చ॥గ॥ 267 ల్కు చ॥మీ॥ 223-23 ర్లు ఖాళీ స్థలంన్నూ, అందలి వగైరా యావత్తున్నూ యీజిమెంటు హక్కులతో సహా.

యమ్.జె.దేవిడ్‌సన్, అడ్వకేట్
కట్టా టవర్స్, దానవాయిపేట, రాజమహేంద్రవరం, సెల్: 9346382207

నోటీసు

మహారాజశ్రీ రామచంద్రపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.A. 885/2022 in O.S. 280/2022

Between:
కొప్పిశెట్టి ప్రదీప్ ...పిటీషనర్
మరియు
చుండూరి పద్మజ ...రెస్పాండెంట్

To,
చుండూరి పద్మజ, W/o. సీతారామయ్య
వయస్సు 52 సం॥లు, ప్రైవేట్ ఎంప్లాయి,
R/o. డో.నెం. 1-25, రాజాబాబు వీధి,
ఎయిర్‌టెల్ టవర్ దగ్గర, గంగనాపల్లి,
కాకినాడ రూరల్ మండలం,
కాకినాడ JCJC.

పై నెంబరు పిటీషన్ నందు రెస్పాండెంట్ హాజరు నిమిత్తం **ది. 23-06-2023** వాయిదా అయి ఉన్నది. కావున మీరు ఆ రోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరు కాబడి మీ సంజాయిషీని తెలియజేసుకోవలెను. లేనిచో సదరు పిటీషన్ మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

కముజు సూర్యనారాయణ
పిటీషనర్ తరపు అడ్వకేట్
రామచంద్రపురం
రామచంద్రపురం
ది.07-6-2023 సెల్: 98493 79828

నోటీసు

మహారాజశ్రీ రామచంద్రపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S. 280/2022

Between:
కొప్పిశెట్టి ప్రదీప్ ...వాది
మరియు
చుండూరి పద్మజ ...ప్రతివాది

To,
చుండూరి పద్మజ, W/o. సీతారామయ్య
వయస్సు 52 సం॥లు, ప్రైవేట్ ఎంప్లాయి,
R/o. డో.నెం. 1-25, రాజాబాబు వీధి,
ఎయిర్‌టెల్ టవర్ దగ్గర, గంగనాపల్లి,
కాకినాడ రూరల్ మండలం,
కాకినాడ JCJC.

పై నెంబరు దావా నందు ప్రతివాది హాజరు నిమిత్తం **ది. 23-06-2023** వాయిదా అయి ఉన్నది. కావున మీరు ఆ రోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరు కాబడి మీ సంజాయిషీని తెలియజేసుకోవలెను. లేనిచో సదరు దావా మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

కముజు సూర్యనారాయణ
వాది తరపు అడ్వకేట్
రామచంద్రపురం
రామచంద్రపురం
ది.07-6-2023 సెల్: 98493 79828

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
__I.A. 292/2023__
__O.S. 111/2023__

__Between:__
1. మల్లిడి వెంకట కృష్ణారెడ్డి
2. గొలుగూరి జయలక్ష్మి -వాద్దు

AND

1. లాలం సూరిబాబు
2. పడాల సత్తిరెడ్డి -ప్రతివాదులు

పై నంబరు దావాను రాయవరం (రాయవరం మండలం) గ్రామ ప్రజలు మరియు వ్యక్తులు తరపున రిప్రజెంటేటివ్ కెపాసిటీలో దాఖలు చేయుటకు వాదులకు పర్మిషన్ ఇప్పించమని దాఖలు చేసిన పై నంబరు దావా పిటిషను వాయిదా **ది. 30-6-2023.** కాబట్టి సదరు దావాను వ్యతిరేకించువారు, సమర్ధించువారు ఎవరైనా ఉన్న ఎడల వాయిదా తేదీ **ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరయి తెలుపుకొనవచ్చును.

__*వాయిదా: 30-6-2023*__

ఎస్.వి.వి.సత్యనారాయణరెడ్డి
అనపర్తి అడ్వకేటు, అనపర్తి
13-6-23 సెల్:9849621028

డాక్యుమెంటు పోయినది

మా క్లయింటు అనపర్తి గ్రామ కాపురస్తులు **పులగం సూరారెడ్డి గారి కుమారుడు వీర వెంకటరెడ్డి గారు** నాకు ఇచ్చిన సమాచారంపై ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

మా క్లయింటు తాలూకు **ఒరిజినల్ లింకు రిజిస్టర్డు డాక్యుమెంటు నెం. 621/2016,** తేది. 03-03-2016వ తేదీ SRO, అనపర్తిలో రిజిస్ట్రరు కాబడిన దస్తావేజు మా క్లయింటుకు అనపర్తి కొత్తూరులో గల ఖాళీ నివేశన స్థలం సంబంధించినది అనపర్తిలో HDFC బ్యాంకు నుండి ఇంటికి వెళ్ళుచుండగా పడిపోయినది. ఎవరికైనా లభించిన ఎడల క్రింద అడ్రసు, ఫోన్ నెంబర్లకు తెలియజేయవలెను. తగిన పారితోషికము ఇవ్వబడును.

ఎస్.వి.వి.సత్యనారాయణరెడ్డి
అడ్వకేటు & నోటరీ
అనపర్తి Opp: బ్యాంక్ ఆఫ్ ఇండియా
14-6-2023 అనపర్తి

__దావా సమను__

మహారాజశ్రీ తణుకు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
__O.S. No. 77/2023__

__Between:__
నిమ్మల లక్ష్మీనారాయణ, వగైరాలు -వాద్దు
మరియు
1. నిమ్మల రామారావు
2. నిమ్మల రామకృష్ణ -ప్రతివాద్దు

__D-1:__ నిమ్మల రామారావు, S/o. లక్ష్మీనారాయణ, డో.నెం. 1-164, రంగా విగ్రహం ఎదురుగా, రామాలయం వద్ద, కానూరు, పెరవలి మండలం.
__D-2:__ నిమ్మల రామకృష్ణ, S/o. రామారావు, డో.నెం. 1-167, Retd. Teacher, రంగా విగ్రహం ఎదురుగా, రామాలయం వద్ద, కానూరు, పెరవలి మండలం.

పై నెంబరు దావాలో మీకు ఎన్ని పర్యాయములు దావా సమన్సు పంపిననూ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోకుండా తప్పించుకొనుచున్నందున పై నెంబరు దావాలో సమనును ఈ పేపరు ప్రకటన ద్వారా జారీ చేయుచున్నారు. కావున మీరు **ది. 23-6-2023వ** తేదీన స్వయముగా గాని, లేదా వకీలు ద్వారా గాని హాజరు అయ్యి మీ వాదన తెలియపరచనిచో సదరు దావా మీకు పరోక్షముగా తీర్మానించబడునని యిందు మూలముగా తెలియపర్చడమైనది.

__*వాయిదా తేదీ: 23-6-2023*__

కె.వి.వి.సత్యనారాయణమూర్తి
తణుకు వాద్దు తరపు అడ్వకేట్, తణుకు
ది.06-6-23 సెల్: 9866601924

మహారాజశ్రీ తణుకు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, తణుకు
__E.A. No. 3/2021__ in __E.P. No. 29/2020__
in __O.S. No. 155/2007__

__Between:__
కోనాల సతీష్ *...Plaintiff/ DHR*

AND

1. కందుకూరి వెంకట శివరాం ప్రసాద్ (డైడ్)
2. కందుకూరి వీర వెంకట సోమ సూర్య ఫణీంద్రరావు మరియు అదర్స్

...Defendants/ JDrs

3. శ్రీమతి శంకరమంచి శ్రీలక్ష్మి, W/o. వెంకటేశ్వరరావు, వయస్సు 52, BSNL Office దగ్గర, అనకాపల్లి, అనకాపల్లి మండలం.
4. శ్రీమతి శేష లక్ష్మి, W/o. ప్రసాద్, వయస్సు 50, RMP Doctor, మొగల్లు, తూర్పుగోదావరి జిల్లా.
5. శ్రీమతి సన్నిధి రాజు రాజేశ్వరి, W/o. తెలియదు, వయస్సు 48, మున్సిపల్ ఆఫీసు దగ్గర, సామర్లకోట, తూర్పుగోదావరి జిల్లా.
6. శ్రీమతి చెరుకూరి ఉషారాణి, W/o. శ్రీనివాసు, వయస్సు 47, గోటేరు, ఇరగవరం మండలం.
7. శ్రీమతి జంద్యాల దేవి, W/o. బాలకృష్ణ, వయస్సు 45, దువ్వ, తణుకు మండలం.

__పిటీషనర్/వాది దాఖలు చేసిన ప్రకటన__

పై నెంబర్ గ్రంథంలో పిటీషనర్, మిమ్ములను 1వ జేడీఆర్/ ప్రతివాదికి వారసులుగా అనగా E.P నందు 2 టు 7 ప్రతివాదులుగా చేర్చమని దాఖలు చేసిన పిటీషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీకు నోటీసు ఆర్డర్ వేయగా, మీరు కావాలని నోటీసు అందుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు నోటీసు అమలు నిమిత్తం పేపర్ ప్రకటన ద్వారా నోటీసు ఆర్డర్ వేసినారు. కావున మీరు **20-06-2023వ తేదీన ఉదయం గం॥ 10.30లకు** శ్రీ కోర్టు వారి ముందు మీరు స్వయముగా గాని, వకీలు ద్వారా గానీ హాజరు అయి మీకు ఏమైన ఆక్షేపణలు వున్న తెలియచేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షముగా పై కోర్టు వారు తీర్మానం చేయుదురని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

ఐనంపూడి కామేశ్వరరావు
ఐనంపూడి శ్రీదేవి కృష్ణవేణి
తణుకు అడ్వకేట్స్, తణుకు
ది.14-6-2023 సెల్: 9966499955